తాగు నీటి ఇబ్బందులు రానివ్వొద్దు: మంత్రి తుమ్మల ఆదేశం





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


రేషన్ కార్డులు ఉన్న వారికి గుడ్ న్యూస్ చెప్పిన సీఎం...





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 269 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 24 సెప్టెంబర్ 2024




## రాష్ట్రంలో కుటుంబ సభ్యులందరికీ

# డిజిటల్ ఫ్యామిలీ కార్డ్...

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు.'వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## 'మానవాళి విజయం

## ఐరాసలో మోదీ ప్రసంగం

# యుద్ధభూమిలో లేదు'



**న్యూయార్క్,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**

మానవాళి విజయం యుద్ధభూమిలో లేదు.. సమష్టి శక్తిలో ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచ శాంతి, అభివృద్ధికిగాను అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమన్నారు.న్యూయార్క్‌లోని ఐరాస జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' ను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. ప్రపంచ భవిష్యత్తు గురించి అంతర్జాతీయ సమాజం చర్చిస్తున్న వేళ.. మానవ కేంద్రీకృత విధానాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో తన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మొత్తం ప్రపంచంతో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు.సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే మానవ సంక్షేమం, ఆహారం, ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాని మోదీ గుర్తుచేశారు. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చినట్లు తెలిపిన ఆయన.. తద్వారా సుస్థిరాభివృద్ధి విజయం సాధించవచ్చని నిరూపించామన్నారు. ఈ విజయ అనుభవాలను గ్లోబల్ సౌత్‌తో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

## కులగణన పేరు చెబితేనే

# ప్రధానికి భయం

- భాజపా బహుజన వ్యతిరేకి అంటూ రాహుల్ విమర్శలు




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కులగణన పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుం టామన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్దాలు వ్యాప్తి చేసినా - రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము' అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## కర్నూలులో

# హైకోర్టు బెంచ్ ఏర్పాటు

100 ఎకరాల్లో న్యాయకళాశాల
సీఎం చంద్రబాబు సమీక్షలో వెల్లడి



**అమరావతి,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టు ద్వారా 100 ఎకరాల్లో న్యాయకళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సోమవారం ఆయన న్యాయశాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.అంతకుముందు మైనారిటీ సంక్షేమ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వ్యవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్‌భవన్‌ను పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ది జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

## గాంధీ ఆస్పత్రి వద్ద

# తీవ్ర ఉద్రిక్తత

- బిఆర్ఎస్ బృందాన్ని అడ్డుకున్న పోలీసులు
- ఆస్పత్రిలో వసతుల పరిశీలనకు వెళ్లిన టీమ్
- పోలీసుల తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ గాంధీ దవాఖాన వద్ద తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. దవాఖానలో పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్యతోపాటు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, మాగంటి గోపీనాథ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. పోలీసు వాహనాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు.గాంధీ సహా రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల

వివరాలు 2లో



# దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ నిర్ధారించండి

అప్పటి వరకు కూల్చివేతలు ఆపండి
బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో

వివరాలు 2లో

## రేషన్ కార్డులు ఉన్న వారికి గుడ్ న్యూస్ చెప్పిన సీఎం...



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**రేషన్ కార్డులు ఉన్న వారికి గుడ్ న్యూస్ చెప్పిన సీఎంరేషన్ కార్డు ఉన్న వారు రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా సరకులు తీసుకోవ చ్చని సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. త్వరలోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకొస్తున్నామని, ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు అందిస్తామన్నారు. ఇన్ఛార్జి మంత్రులు వారంలో రెండుసార్లు జిల్లాల్లో పర్యటించాలని సీఎం సూచించారు. కాగా, వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసందే.

## పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారికి టికెట్ ఛార్జీపై 10 శాతం డిస్కౌంట్...




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్ నగరంలో నిత్యం ఎంతోమంది ప్రయాణికులు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు పుష్పక్ బస్సుల్లో వెళ్తుంటారు. వారి కోసం బస్సు టికెట్ ధరలో 10శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. ముగ్గురు లేదా అంతకన్నా ఎకువ మంది కలిసి గ్రూప్‌గా వెళ్లే వారికి అదనంగా మరో 10 శాతం డిస్కౌంట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఆఫర్ ఎయిర్ పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు వర్తించనున్నట్లు తెలిపింది.

## తాగు నీటి ఇబ్బందులు రానివ్వొద్దు: మంత్రి తుమ్మల ఆదేశం



**ఖమ్మం, సెప్టెంబరు 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టరుజమ్మిల్ ఖాన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలను ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నీటి ఎద్దడి సమస్య పరిష్కారం, తదితర సమస్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మున్నేరు వరదల వల్ల మరమ్మ త్తుకు గురైన మోటార్ల వల్ల నగరంలోని తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ రాత్రిలోగా సమస్యను పరిష్కరించి నేటి నుం చి నీటి సమస్య రానివకుండ చూడాలని అధికారులను ఆదేశించారు.

## వరద బాధితులకు కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ వారి 50 లక్షల విరాళం...

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**వరద బాధితుల సహాయార్థం కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ముఖ్యమంత్రి సహాయ నిధికి యాభై లక్షల రూపాయల విరాళం అందించింది. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.శంకర సుబ్రమణియన్, సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ కె.సత్యనారాయణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి ఆ మేరకు చెక్కును అందజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అండగా విరాళం అందించిన ఒదుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారిని అభినందించారు.



# ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఇల్లెందులో నియోజకవర్గం స్థాయి సమావేశం

- పాల్గొన్న మంత్రి పొంగులేటి, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్
- వరదల వల్ల నష్టపైన, పలు అంశాలపై రెండు జిల్లాల కలెక్టర్లకు సూచనలు

**గార్ల/బయ్యారం,సెప్టెంబర్ 23(పి సి డబ్ల్యూ ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని ఎస్.ఎస్.గార్డెన్ ఫంక్షన్ హాలులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్,భద్రాచలం ఐ.టి.డి.ఎ (పి.ఓ) బి.రాహుల్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్.పి.బి.రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లాలోని వివిధ శాఖలలో శాంక్షన్ అయి వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా లోని రెండు(గార్ల, బయ్యారం) మండలాలలో ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు , సిసి రోడ్లు మరమ్మతులు పనులు ఎంత వరకు పూర్తి అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాంక్షన్ అయి ఉంటే పనులను త్వరగా పూర్తి చేయాలని ఏమైనా శాంక్షన్ కాని పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించి పనులు చేపట్టాలన్నారు. ఫారెస్ట్ రోడ్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి పనులు త్వరగా చేపట్టాలన్నారు.బయ్యారం,గార్ల మండలాలకు సంబంధించిన పనుల యొక్క ఎస్టిమేషన్ త్వరగా పంపించి పనుల




ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. పట్టణాల్లో గ్రామాలలో విద్యుత్ సరఫరా ఆటంకం కలుగకుండా సరఫరా చేయాలని గ్రామాలలో వదులుగా ఉన్న కరెంటు తీగలను సరిచేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ మంచి నీరు అందజేయాలని అన్నారు., పాఠశాలల్లో విద్యార్థుల కు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపు కు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖచ్చితంగా ప్రతి డాక్టర్ హెడ్ క్వార్టర్స్ మెయింటైన్ చేయాలని గ్రామాలలో విలేజ్ సెక్రటరీ అందుబాటులో ఉండాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక మెడికల్ అవసరాల కోసం అవసరమైన నిధులు మంజూరు కోసం నివేదికలు సమర్పించాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లాలో అవసరానికి సరిపడ డయాలసిస్ యూనిట్లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన వివరాలు సమర్పించాలని తెలిపారు.ఈ రెండు మండలాలకు సంబంధించి ఒక డయాలసిస్ యూనిట్ శాంక్షన్ చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రభుత్వం వైద్యం,విద్యా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించిందని అందుకనుగునంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించ కుండా పని చేయాలన్నారు.అన్ని మునిసిపాలిటీ లలో సిబ్బంది హాజరును ప్రత్యేక దృష్టి పెట్టి ఫేస్ రికగ్నిషన్ అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ స్థలాల విషయంలో ఎంత పెద్ద వారివైనా ఉపేక్షించకుండా పోలీసు వారి సహకారంతో ఒక్క గజం కూడా వదల కుండా రాబట్టేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల ఆర్థిక చేయుతకు మహిళా శక్తి ద్వారా యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటునందించాలన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయకత్వం లోని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేద ప్రజలకు అండగా ఉండడంతో పాటు,బడుగు,బలహీన దళిత,గిరిజన,మైనారిటీలతో పాటు, ప్రత్యేకించి ఇది గిరిజన ప్రాంతం గిరిజనులకు పూర్తిగా అండగా నిలవాలని ఈ ప్రభుత్వ ఆలోచనలకు తగినట్లుగా అధికారులు ప్రజల సంక్షేమం గురించి అధికారులు దృష్టి పెట్టాలని,ఎటు వంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా కష్టపడి పని చేయాలని, సామాన్యులను ఎట్టి అంశంలోనైనా ఇబ్బందులు పెడితే ఉపెక్షించకుండా అధికారులపై చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. అక్టోబర్ 2 నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, హెల్త్ కార్డులు ప్రభుత్వం జారీ చేయనుందని,అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులను ఫైనల్ చేయబోతుందని కావున ప్రభుత్వ ఆలోచనలకు అను గుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ గార్ల,బయ్యారం మండలాలలో రోడ్ల పనుల పరిస్థితులపై, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పూర్తి,వైద్య,విద్యుత్, పంచాయతీ పలు శాఖలలో జరిగే పలు అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై మంత్రికి వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో రెండు జిల్లాల అధికారులు,సొసైటీ చైర్మెన్ లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గాంధీ ఆస్పత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

అధ్వాన పరిస్థితిని అధ్యయనం చేసేందుకు రాజయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. సోమవారం నుంచి నిపుణులైన డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభించింది. ఇందులో భాగంగా గాంధీ దవాఖానను పరిశీలించాల్సి ఉన్నది. అయితే కమిటీ పర్యటనను కాంగ్రెస్ సర్కార్ అడ్డుకున్నది. రాజయ్య సహా కమిటీ సభ్యులైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే సంజయ్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అనేక నిర్బంధాల నడుమ గాంధీ దవాఖానకు చేరుకున్న కమిటీ సభ్యులతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో నుంచి బయటకు రాకుండా భారీగా పోలీసులు మోహరించారు. ఇదిలావుంటే గాంధీ ఆస్పత్రి వద్ద బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. ప్రభుత్వాస్పత్రుల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లిన త్రిసభ్య కమిటీ సభ్యులను అరెస్ట్ చేయటమా.. అసలు ప్రభుత్వానికి ఎందుకంత భయం.. కమిటీ తన పని తాను చేసుకొని పోతే నిజం బయటపడుతుందనా.. అసమర్థ చేతగాని ప్రభుత్వం అసలు రంగు బయట పడుతుందనా అంటూ ట్వీట్ చేశారు..నిజంగా ప్రభుత్వం ఏమీ దాచటం లేదంటే బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని దర్యాప్తు చేయనివ్వండి. కమిటీ నివేదిక ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుస్తాయి. ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి సూచనలు అందుతాయి. కానీ ముఖ్యమంత్రి మాత్రం అవేవి జరగవద్దన్న ఇగోతో వ్యవహరిస్తున్నాడు. తెలంగాణ ప్రజల జీవితాలతో సీఎం చెలగాటం ఆడుతున్నాడు. ఇలాంటి పిచ్చి పనులను సీఎం మానేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.కాగా.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు బీఆర్ఎస్ త్రీ మెన్ కమిటీని నియమించింది. ఈరోజు ఉదయం 10 గంటలకు గాంధీ ఆస్పత్రికి బీఆర్ఎస్ నేతలు తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే సంజయ్, మెతుకు ఆనంద్ వెళ్లాల్సింది. అయితే ముందుగానే అప్రమత్తమైన పోలీసులు కమిటీ మెంబర్స్‌ను హౌజ్ అరెస్ట్ చేశారు. తమను పోలీసులు అడ్డుకుంటున్నారని, హౌజ్ అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులు ఆరోపించారు. . వికారాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. త్రిసభ్య కమిటీలో ఆనంద్ సభ్యుడిగా ఉన్నారు. గాంధీ ఆసుపత్రికి వెళ్లనీయకుండా ఆనంద్‌ను పోలీసులు ఇంట్లోనే ఉంచారు. విషయం తెలిసిన కార్యకర్తలు భారీగా ఆనంద్ ఇంటి వద్దకు చేరుకుంటున్నారు. ఇంట్లోకి పోలీసులు వెళ్లకుండా కార్యకర్తలు అడ్డంగా కూర్చున్నారు. మరోవైపు ఆనంద్ ఇంటి చుట్టూ పోలీసులు పహారాకాసారు.

## కొనసాగనున్న కాళేశ్వరం విచారణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ఎత్తిపోతల్లోని బ్యారేజీలపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ మళ్లీ దర్యాప్తు కొనసాగించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణంలో పనిచేసిన ఇంజనీర్లను శనివారం వరకు విచారించనుంది. అప్పటి ఈఎన్సీలను, ఉన్నతాధికారులను ప్రశ్నించనుంది. ఈ నేపథ్యంలో అన్ని నివేదికలు ఇవ్వాలని నీటి పారుదల శాఖను కమిషన్ ఆదేశించింది. బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్లేస్‌మెంట్ రిజిస్టర్, ఎంబుక్‌లను కూడా తీసుకురావాలని కమిషన్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణలో కమిషన్‌ను తప్పుదోవ పట్టించినా, నేరపూరితంగా వ్యవహరించినా, వారిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని, భవిష్యత్‌లో పదోన్నతులు ఇవ్వవద్దని ప్రభుత్వానికి సిఫారసు చేసే యోచనలో ఉన్నట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వెల్లడించింది. తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ విభాగానికి ఆదేశాలు జారీ అయ్యాయి. కాళేశ్వరం నివేదిక ఆధారంగా కాగ్ అధికారుల నుంచి కూడా వివరాలు తీసుకోనున్నట్లు కమిషన్ తెలిపింది.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడికి యత్నం: ఇద్దరిపై పోలీసుల కేసు

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా అఫ్జల్‌గంజ్ నుంచి కుషాయిగూడకు వెళ్తున్న కుషాయిగూడ డిపోనకు చెందిన ఆర్టీసీ డ్రైవర్‌పై ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఓయూ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. తమకు దారి ఇవ్వలేదనే కోపంతో దుండగులు బస్సును ఆపి డ్రైవర్‌పై దాడికి దిగారు. అప్రమత్తమైన డ్రైవర్, కండక్టర్.. దాడికి పాల్పడిన ఆటో ట్రాలీ డ్రైవర్ జాన్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మరో వ్యక్తి జగదీశ్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 20న అఫ్జల్‌గంజ్ నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తున్న మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులో విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్ గణెళిశ్‌పై కొంతమంది వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన విషయం తెలిసిందే.

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారించండి

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. 6 వారాల్లోపు ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ముందు దుర్గం చెరువు పరిసర నివాసితులు హాజరు కావాలని కోర్ట్ తెలిపింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4 నుంచి ఆరు వారాల లోపు తుది నోటిఫికేషన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు లేక్ ప్రొటెక్షన్ కమిటీకి హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామంతో దుర్గం చెరువు పరిసర నివాసితులకు ఊరట దక్కినట్టు అయ్యింది. కాగా జెట్ స్పీడ్‌లో హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్తున్నాయి. జూన్ 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చి వేసింది. ఆక్రమణలకు గురైన 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కబ్జా చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. వెంటనే రంగంలోకి దిగి హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. హై రీచ్ జా క్రషర్స్‌తో పాటు జేసీబీలతో, బుల్డోజర్లతో కూల్చి వేతలు చేపట్టారు. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు పెంచింది. అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. 17 గంటలపాటు నాన్ స్టాప్ గా ఇళ్లులు, భవనాలు, అపార్టుమెంట్లు కూల్చివేసింది. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 16 విల్లాలు కూల్చివేసింది. సోమవారం తెల్లవారుజాము ఒంటిగంట వరకు కూల్చివేతలు కొనసాగాయి. హైడ్రా ఏర్పాటు తర్వాత తొలిసారిగా డే అండ్ నైట్ కూల్చివేతలు జరిగాయి. అక్రమ నిర్మాణాలకు అనుకొని ఉన్న పక్క ఇళ్లకు డ్యామేజ్ కాకుండా జాగ్రత్తలు తీసుకు న్నారు. హైడ్రా 17 గంటలపాటు హైరిస్క్ ఆపరేషన్ కొనసాగించి రికార్డు క్రియేట్ చేసింది. గణెళిశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రెండు వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డి పేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసి ంది. రెవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టింది. మూడు ప్రాంతాల్లోని 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షాల సమయంలో వేగంగా స్పందించేందుకు ప్రత్యేక చర్యలు..



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలో భారీ వర్షాల సమయంలో వేగంగా స్పందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీనిపై అన్ని శాఖల అధికారులతో నగర సీపీ సీవీ ఆనంద్ సమీక్షించారు.ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, మూడు కమిషనరేట్ల సీపీలు, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు పాల్గొన్నారు. భారీ వర్షాల సమయంలో పలు ప్రధాన కూడళ్లలో వరదనీరు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాతావరణ శాఖ హెచ్చరికలను అనుసరించి ట్రాఫిక్ మళ్లింపులు చేయడం, నీరు నిలిచే ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు.ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు, ట్రాఫిక్ జామ్ అప్‌డేట్ వివరాలను అందించాలని సీపీ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై దీర్ఘకాలిక ఫలితాలిచ్చే చర్యలు చేపట్టాలన్నారు. ట్రై-పోలీస్ కమిషనరేట్లు, జీహెచ్ఎంసీ ఇతర విభాగాల ట్రాఫిక్ కమిషనర్లతో కూడిన ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఐటీ కంపెనీలతో అనుసంధానం, ప్రధాన నీటి వనరుల్లో నీటి మట్టాలను పర్యవేక్షించడం, సాంకేతికతను పెంచడం వంటి అంశాలపై అధికారులు చర్చించారు.

## హనుమకొండలో రామకృష్ణ ధ్యాన మందిర్ ఒక దివ్య క్షేత్రమౌతుంది: మాజీ ఎంపి వినోద్ కుమార్



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలో శ్రీ రామకృష్ణ సేవా ధ్యాన మందిర్ ఒక దివ్య క్షేత్రంగా పరవడిల్లుతుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ రామకృష్ణ సేవా మందిర్ నిర్మాణ పనులను తెరాస నేతలు మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, హనుమకొండ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, ముద్దసాని సహోదర్ రెడ్డి, మేడిపల్లి శోభన్ బాబు, చింతల యాదగిరి, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి తో కలిసి సందర్శించారు. సదరు ధ్యాన మందిర్ కట్టడంలో చేపట్టాల్సిన దశలవారీ పనుల గురించి చర్చించారు. నిధుల సేకరణ విషయంలో గ్రానైట్, లిఫ్ట్, రూఫ్ సీలింగ్, డోర్స్ / విండోస్, ఎలక్ట్రికల్ /సానిటరీ ఫిట్టింగ్స్ వగైరా ఖర్చుల అంచనాలు ప్రకటించి వాటిని భరించే దాతలనుండి స్వీకరించాలని వినోద్ కుమార్ సూచించారు. భావి తరాలను సంస్కారవంతంగా, మహోన్నతంగా తీర్చిదిద్దే దివ్య మందిరంగా, ఈ కాలనీకి వన్నె తెచ్చే దర్శనీయ ప్రాంగణంగా నిలుస్తుందని, తమ పక్షాన ఈ మందిర నిర్మాణానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా సహాయ-సహకారాలు అందిస్తున్న వారందరికీ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సేవా సమితి సభ్యులు కె. శ్రీనివాస స్వామి, కేవి రావు, కె.సూర్య, చిదర అంజనీ దేవి, బోయినపల్లి పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, చైర్మన్ రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** హాసన్ పర్తి మండల పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పాక్స్) నూతన భవనము, గోదాం, సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు సుమారు 39వేల మేర రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుంది. రైతు రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని టెక్నికల్ ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు సుమారు రుణమాఫీ 436కోట్ల రూపాయల మేర రుణమాఫీ ఇప్పటి వరకు జరిగింది. అలాగే రుణమాఫీ కానీ వారికి కూడా త్వరలో వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి రూ. 500 బోనస్, అదేవిధంగా దసరా నాడు రైతులకు రైతు భరోసా ఇవ్వనున్న సీఎం రేవంత్ రెడ్డి. రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన ముఖ్యమంత్రిగా రైతులు అప్పులో పుట్టి అప్పులతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి గారు సుమారు రాష్ట్రవ్యాప్తంగా 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసి నా మాట నిలబెట్టుకోవడం జరిగింది. కానీ ప్రతిపక్షాలు అవాక్కులు చేవాక్కులు పేలుతూ ప్రభుత్వంపై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారు దీనిని రాష్ట్ర ప్రజానికం వద్దేచూస్తున్నారు ప్రజలు రెండు సార్లు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా బుద్ధి లేకుండా ఫామ్ హౌస్ కూర్చొని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో కూర్చొని విమర్శలు చేస్తూ, మాజీ మంత్రి ట్విట్టర్ టిల్లు సోషల్ మీడియా వేదికల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు కానీ మన ప్రజా ప్రభుత్వం లో మన సిఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ వారి సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న వ్యక్తి మన సీఎం ప్రజల కోసమే ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకువచ్చిన ఒక గొప్ప వ్యక్తి మన సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్, రైతులు, అధికారులు, డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిల్లి వెంకట్ రెడ్డి, హాసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ ఫాక్స్ చైర్మన్ పోలం అనిల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నలుబోలు రవీందర్, రిజిస్టార్ జగన్ మోహన్ రావు, డిసివో, ఏవో, మార్కెట్ డిఈ, అగ్రికల్చర్ ఏడి, అధికారులు రైతులు మహిళా నాయకురాలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎల్బీ నగర్ లోని క్రిస్టల్ గార్డెన్స్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 97 లక్షల 96 వేల 308 రూపాయల సీఎం ఆర్ ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగారాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మంత్రి కొండా సురేఖ పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, ప్రజా ప్రభుత్వమని, ఏం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ.. వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ.. మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు, వివిధ శాఖ అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.



## కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

● నాలుగు లెబర్ కోడ్లను రద్దు చెయ్యాలి: సీపెల్లి రవీందర్ సిఐటియు జిల్లా కార్యదర్శి



**పెద్దపల్లి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బ్లాక్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్ల కార్డ్స్ తో నిరసన తెలపడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ మాట్లాడుతూ .2019లో వేతనాల కోడ్ను, 2020లో ఐఆర్ కోడ్, ఓఎసెహెచ్ కోడ్, సామాజిక ఎ భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించింది. అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో ఎ 4 లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ స్వదేశీ ఎ పెట్టుబడిదారులకు కట్టబెట్టి కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందని అన్నారు. పార్లమెంట్లో ఎ ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాస్తుంది. గత ఎ నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లు రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మికవర్గానికి ద్రోహం చేయడానికే నిశ్చయించుకున్నది. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారు. ఈ పూర్వ రంగంలో కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ ఈ రోజు "బ్లాక్ దే" పాటించడంజరిగింది.. యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు, పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకమిటీ సభ్యులు సామనపెల్లి వెంకటస్వామి,నాయకులు మాంకాలి సురేష్ ,బొంకురి సాగర్,కుక్క అన్వేష్,బొంకురి శంకర్, సలిగంటి రాజేందర్,కిరణ్,గౌరయ్య,కనుక లక్ష్మి, స్వప్న,లలీత,మమత తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికురాలికి అండగా నిలిచిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..

● నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రేటర్ వరంగల్ ప్రజారోగ్య విభాగం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ ● రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయి ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పారిశుధ్య కార్మికురాలిని పరామర్శించిన ఎంపి డా. కడియం కావ్య ● పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందించాలంటూ ఎంజీఎం సూపర్డెంట్ ను ఆదేశించిన ఎంపీ ● రామంచ సమ్మక్కకి భరోసా కల్పించి, ఆర్థిక సాయం అందజేసిన ఎంపి డా.కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల విధుల్లో భాగంగా రోడ్లు శుభ్రం చేస్తున్న బల్దియా పారిశుద్ధ్య కార్మికురాలు రామంచ సమ్మక్క హన్మకొండ ఎన్జీవోస్ కాలనీలో రోడ్డు ఊడుస్తుంటే కారు ఢీ కొట్టిన ప్రమాదంలో తన రెండు కాళ్లు విరిగిపోయాయి. సోమవారం రామంచ సమ్మక్క ప్రస్తుత దీనస్థితిని తెలుసుకున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎంజీఎం ఆస్పత్రికి చేరుకొని వారిని పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని, అందించిన చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా వరంగల్ ఎంపీ వైద్యురాలు కావడంతో ఎంపీ కడియం కావ్య పేషెంట్ రిపోర్టులను పరిశీలించారు. తను పూర్తిగా కోలకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందించాలంటూ ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆసుపత్రికి చేరుకుంటున్న సమాచారం తెలుసుకుని అక్కడికి చేరుకున్న ప్రజా ఆరోగ్య విభాగ అధికారులపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాలు గడుస్తున్నా పేషెంట్ కనీస పరిస్థితిపైని పట్టించుకోకుండా ఉన్న సిబ్బంది పై మండిపడ్డారు. చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజేష్ తో మాట్లాడిన ఎంపీ డా.కడియం బాధితురాలిక అందాల్సిన బెనిఫిట్స్ ను సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య బాధితురాలికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం పలువురి పేషెంట్లను ఎంపీ పరామ ర్శించారు. వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎంపీ గతంలో నిర్వహించిన ఫార్మసీ తనిఖీల తరువాత ఎలాంటి మార్పులు చేశారనే విషయం పై ఆరా తీశారు. ప్రస్తుతం మందులు అందు బాటులో ఉన్నాయా లేదా విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఇతర మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య అవసరమైన మంజూరుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ నాయకులపై కేసు కొట్టివేత



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బి.ఆర్.ఎస్ నాయకుల పై నమోదైన కోడ్ ఉల్లంఘన కేసును హనుమకొండ పీసీఆర్ కోర్టు సోమవారం కొట్టేసింది. ఈ కేసులో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు రహీం, శ్రీను, రంజిత్, స్వామి, సుధాకర్ ల పై ఎన్నికల ప్రవర్తన, నియమావళిని ఉల్లంఘిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఏప్రిల్ లో నెలలో ప్రచారం చేశారనే ఆరోపణలపై హనుమకొండ పోలీసులు వారి పై కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణ కు రాగ... ఉమ్మడి వరంగల్ జిల్లా బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్, వేణు పటేల్, లీగల్ సెల్ సభ్యుల వాదనల అనంతరం కేసును కొట్టి వేశారు. ఈ పార్టీ కార్యకర్తలు వారికీ న్యాయ సహాయం అందించేలా కృషి చేసిన మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కి, న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డిని సన్మానించిన చైర్మన్ మార్నేనీ



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమింపబడ్డ గంట సంజీవ రెడ్డి సోమవారం హన్మకొండలోని డిసిసిబి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. చైర్మన్ రవీందర్ రావు, సంజీవ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ నాగరాణి గారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది .అదేవిధంగా నర్సింగాపూర్ గ్రామం డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి గారు మాట్లాడుతూ సీజన్ వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పిల్లలు వేడి వేడి ఆహార పదార్థాలు తినాలని, చేతులను శుభ్రంగా కడుకోవాలని ,దోమలు కుట్టకుండా జాగ్రత్తలు వహించాలని, గ్రామాలలో డ్రైడే పాటించి, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, డ్రమ్ముల లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, లార్వాన్ని నిర్మూలించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి ,సూపర్వైజర్ సునీత జమున, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, స్వరూప, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి పాఠశాలలు...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు నిర్వహించిన పోషణ్ అభియాణ్ కార్యక్రమంలో పాల్గొన్న మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ .అంగన్వాడీ పాఠశాలాలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని ప్రైవేట్ కు దిటుగా అంగన్వాడీ పాఠశాలలు పని చేస్తున్నాయని అటపాటలతో అందించే ప్రాథమిక విద్య ద్వారా మనోవికాసం పేంపొందిచవచ్చని తెలిపారు అలాగే అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి వినతిపత్రం అందించగా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారాక్ చెక్కులను పంపిణీ చేసిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

## లైన్స్ క్లబ్ ఆఫ్ ఘర్షకుర్తి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**గంగాధర, సెప్టెంబర్ 23 (పీసీడబ్ల్యు న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ గర్శకుర్తి అధ్యక్షులు లయన్ మిట్టపెల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో దాసరి వైష్ణవి తండ్రి రమేశ్ కి జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా జి.ఎల్.టి.కో-ఆర్డినేటర్ లయన్ మిట్టపెల్లి ప్రవీణ్ కుమార్,జోనల్ చైర్ పర్సన్ లయన్ గుర్రం బాపురెడ్డి,ప్రధాన కార్యదర్శి లయన్ అన్నల్దాసు శ్రీనివాస్,కోశాధికారి లయన్ కముటం అనిల్, ఉపాధ్యక్షులు లయన్ కొలిపాక రమేశ్,ప్రోగ్రాం కన్వీనర్ లయన్ కొండవేని మల్లిఖార్జన్,లయన్ రేణికుంట రమేశ్, లయన్ ద్యావణపెల్లి అరవిందస్వామిపాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం ఆధ్వర్యంలో వరద బాధితులకు వస్త్రాలు, బుక్స్ స్టేషనరీ పంపిణీ



**ఖమ్మం, సెప్టెంబరు 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ స్ఫూర్తి తో "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ " ఖమ్మం ఆధ్వర్యంలో కాస్నా తండా , వాల్యా తండా వరదా బాధితులకు చీరలు , లుంగీలు , బుక్స్ మరియు స్టేషనరీ ఐటమ్స్ పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ టీచర్ వెంకట్ , కర్మా యోగ స్టేట్ కో ఆర్డినేటర్ బండి చైతన్య కిషోర్ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## విద్వేష పూరిత పోస్టులపై నియంత్రణ అవసరం

**- సిఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి**



**బయ్యారం, సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యు న్యూస్):** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో మండల వాట్సప్ గ్రూపుల్లో అడ్మిన్ నిర్వహన చేస్తున్న వారికి ఎస్ఐ తిరుపతి అధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ చేతిలో మొబైల్ ఉందని మనం ఇష్టం వచ్చిన రీతిలో వాట్సప్,ఫేస్ బుక్ ,ఇన్ స్టాగ్రామ్ (సోషల్ మీడియా)లలో ఆదారాలు లేని,నిరాధార ,రెచ్చ గొట్టే ,వ్యక్తి గత, కులమత,ప్రజాప్రతినిధుల పై పోస్టులు పెట్ట వద్దని తెలిపారు.ఎవరైనా విద్వేష పూరిత పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బయ్యారం మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## మీడియా అసోసియేషన్ ఎవరికోసం...?



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రెస్ అకాడమీ..యూట్యూబ్లు (డిజిటల్ మీడియా )విషయంల కోసం అంటూ ఈ రోజు హైదరాబాద్ లొ ఏర్పాటు చేసిన సమావేశం లొ పాల్గొనే అవకాశం. ఆహ్వానం ఉన్న వారికే అని నిర్వహకులు పేర్కొనడం బాధాకరం.ఎవరి కి ఆహ్వానం అనే విషయం అత్యంత గొప్యాంగ ఉంచడం వెనుక రహస్యం ఏంటీ.?.మీరు కొంతమంది ని పిలుచి..వారరు చెప్పింది /చెప్పుంచు కొని దానిని ఓకే చేసే వారు సమావేశం పెడుతున్నట్లు ప్రకటన ఎందుకు బహిర్గతం చేశారు..? కార్పొరేట్ మీడియా కనుసన్న ల్లో వారి అనుకూల యూట్యూబ్ నిర్వహకులకు మేలు చెయ్యడం కోసం మాత్రమే ఈ సమావేశం తప్పు, షోషల్ మీడియా /డిజిటల్ మీడియా నియంత్రణ కోసం,సమస్య పరిష్కారం కోసం కాదు అనేది స్పష్టం అవుతోంది.వస్త్రం ఏది అయినా.అన్ని ఒకే తాను లోవి అనేది మరోసారి రుజువయింది..డిజిటల్,షోషల్ మీడియా స్వీయ నియంత్రణ పాటించే విధంగా అన్ని జిల్లాలో బహిరంగ చర్చవేదికలు అమలు చెయ్యాలి.డిజిటల్ మీడియా గైడ్ లైన్స్ 2021, డిజిటల్ మీడియా అక్రీడెషన్ విషయం లొ పి ఐ బీ 2023 లొ ఇచ్చిన (ఏడాది సర్వీస్ ఉన్న వారికీ కార్డులు) ప్రతి పాదనలు, 2924 అర్ ఎన్ ఐ గైడ్ లైన్స్ అమలు పై అందరి తో చర్చ లు జరపాలి.

## ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించండి...

- **తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డి సిఎస్ శాంత కుమారిలకు విజ్ఞప్తి...**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.సోమవారం రోజు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మ ద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఒకటి ఏడు టు జీరో డబల్ టు నుండి పెండింగ్ లో ఉన్న అన్ని నాలుగు డి ఎ అలవెన్స్ జీవో ద్వారా వెంటనే ప్రకటించాలని పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను క్లియరెన్స్ చేసి 2022 నుండి చేయాలి అండ్ కుబేర వ్యవస్థను వెంటనే రద్దు చేస్తూ ట్రెజరీ డిపార్ట్మెంట్ ద్వారా బిల్లులను క్లియరెన్స్ చేసే పాత విధానాన్ని పునర్దించటం అన్ని ఉద్యోగుల సంఘాలతో సంప్రదింపులు చర్చలు ఇప్పటికే పూర్తి అయిన దృష్ట్యా ధరల పెరుగుదల ప్రకారం 51% ఫిట్ మెట్ తో రెండో పి ఆర్ సి సి పార్సలను పిఆర్సి రిపోర్టును తెప్పించుకుని అమలు చర్యలు వేదమంతా చేయండి ప్రభుత్వం మరియు లబ్ధిదారులు ఉద్యోగులు మరియు పెన్షనర్లు సమాన సహకారంతో ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈ హెచ్ ఎస్ వెంటనే అమలు చేయండి కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ మరియు భవిష్యత్తు రిక్రూట్మెంట్లో కాంట్రాక్టు వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి లకు విజ్ఞప్తి చేస్తూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు సిపిఎస్ అండ్ యుపిఎస్ పాత పెన్షన్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి జీవో ఎంఎస్ 317 నీ సమీక్షించండి మరియు 317 జీవో బాధితుల బదిలీల కోసం కోరుకునే ఖాళీల లభ్యత కోసం అడగకుండా వీలైనంత త్వరగా వైబ్ సైట్ ద్వారా లేవనెత్తిన అన్ని ఫిర్యాదులను పరిగణలో కి తీసుకోండి రాష్ట్ర జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని అభ్యర్థన ఉద్యోగులు మరియు పెన్షనర్లు మను వేదాలను పరిష్కరించడానికి ప్రధాన ఉద్యోగుల సంఘాలు గుర్తింపు పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు లేదా మెడికల్ ఇన్ వాలిడేషన్ క్లియరెన్స్ కోసం రాష్ట్రస్థాయిలో మెడికల్ ఇన్ వాలిడేషన్ ఉద్యోగుల కమిటీని ఏర్పాటు చేయటం పి ఆర్ సి 2020 బిల్లులకు సంబంధించిన క్లియరెన్స్ లను ఆర్థిక శాఖ కు బదులుగా ట్రెజరీ పి ఏ ఓ డిపార్ట్మెంట్ ద్వారా అడ్మిట్ చేయడానికి అనుమతి ఉద్యోగులు మరియు పింఛన్దారులకు పిఆర్సి 2020 కు ముందు బిల్లులను అనుమతించే ఆలస్యాన్ని నీ వారిని చడానికి దాని సమయాన్ని 31-3-2023 నుండి 31-3-2026 వరకు వ్యవధిని పొడిగించాలి పదవి విరమణ అనంతరం సర్వీస్ పొడిగింపుగాని రీ ఎంప్లాయిమెంట్ ను కాని చేయవద్దు తద్వారా సర్వీస్ లో ఉన్న జూనియర్ ఎంప్లాయిస్ ల యొక్క ప్రమోషన్ ప్రయోజనాలు కాపాడటం గ్రేట్ వన్ టూ త్రీ అండ్ ఫోర్ క్రింద గ్రామపంచాయతీల పునర వ్యవస్థ కరణ మరియు ఉద్యోగులు క్యాడర్ కేటాయింపు అండ్ నియామకపు తేదీ నుండి సర్వీస్ లెక్కిస్తూ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరిజేషన్ కాలాన్ని నాలుగు సంవత్సరాల నుండి రెండు సంవత్సరాలకు తగ్గించటం మరియు ప్రమోషన్లు కల్పించటం చాలామంది ఉద్యోగులు ప్రమోషన్ లేకుండా పదవి విరమణ చేస్తున్నందున పరిపాలనకు అవసకర్యాన్ని నీవరించడానికి మరియు ఉద్యోగులకు నష్టాన్ని నీవరించటానికి ప్యానల్ సంవత్సరం మొదటి సెప్టెంబర్ నెలలో అన్ని విభాగాలలో డిపిసిలను నిర్వహించటం ద్వారా అర్హులైన ఉద్యోగులందరికీ ప్రమోషన్లు కల్పించటం హెచ్ ఓ డి నుండి సెక్రటేరియట్ కు బదిలీలపై నియామకాల కోసం 12.5 పర్సెంట్ కోటా అమలు చేయడం ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తున్న తెలంగాణ క్లాస్ ఫోర్త్ ఉద్యోగులను మిగిలిపోయిన సుమారు యాభై మంది సభ్యులను తొమ్మిదవ పదవ షెడ్యూల్సు నందు పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను తెలంగాణకు తిరిగి తీసుకురావటం జిల్లా ప్రజా పరిషత్ లా వ్యాధి గ్రస్త ఉద్యోగులపై ఆధారపడిన పిల్లల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి రాష్ట్రంలోని 2.5 లక్షల మంది పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక పెన్షనర్స్ డైరెక్టేట్ ను వెంటనే ఏర్పాటు చేయాలి అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారికు విజ్ఞప్తి చేస్తూ ఎసిబి మరియు విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ కేసులు మరియు డిపార్ట్మెంటల్ డిసిప్నే మరి కేసుల కింద బుక్కు చేయబడిన ఉద్యోగుల ఫైల్స్ ను వేదమంతమైన క్లియరెన్స్ చేసి ఉద్యోగుల కేసుల కోసం సమీక్ష కమిటీని వెంటనే నియమించాలని మరియు నిర్దిష్ట విచారణ పూర్తయిన తర్వాత ఇంకోరి వేగమంతా చేయటం ద్వారా ఉద్యోగులను విధులలోనికి తీసుకోవాలి ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ మరణించిన వీఆర్ఏ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి విఆర్ఓ అండ్ వి ఆర్ ఎ లను వారి ఎంపికల ప్రకారం రెవెన్యూ శాఖకు తిరిగి తీసుకురావటం మరియు వారి మునుపటి సీనియార్టీ ప్రకారం వారి సేవలను రెవెన్యూ శాఖలో క్రమ బ్రతికరించటం రాష్ట్రంలోని గ్రంథాలయ సంస్థ మార్కెటింగ్ కమిటీ సమస్త యు డే డే సంస్థలో పనిచేసే వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు మెడల్ స్కూల్స్ మరియు రెసిడెన్సి స్కూల్స్ ఉద్యోగులకు 010 హెడ్ ఆఫ్ అకౌంటు ద్వారా జీతభత్యాలు చెల్లించాలి భూపాల్ పల్లి కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు బ్యాట్ కాంప్లేట్ అలవెన్స్ మరియు అదనపు హెచ్ఆర్ఏను మంజూరు చేయాలి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ నుండి ఏ సి టి ఓ ప్రమోషన్లు వెంటనే కల్పించాలని ఇదే శాఖలో గజిటెడ్ స్థాయిలో ఉన్న అధికారులు అందరికీ ప్రతి ఒక్కరికి ప్రమోషన్లు కల్పించి కిందిస్థాయి జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ నుండి ఏ సి టి ఓ ప్రమోషన్ కల్పించకుండా పెండింగ్ పెట్టిన ఫైల్ ను వెంటనే కదిలించి వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ సీనియార్టీ ప్రకారం రోస్టర్ ప్రకారం వెంటనే ప్రమోషన్లు కల్పించాలని మరియు తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీవోలు రాత్రి పగలు లారీలు తనకి లు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రెవెన్యూ ఇస్తున్నారు కనుక లారీలు తనకీలు చేస్తే ఏసిటిఓ లకు వాహనాలను కూడా తెలంగాణ ప్రభుత్వం వెంటనే కల్పించాలి అని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రజ్వి లకు తెలంగాణ టీసీ టీఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

## మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బలమైన విశాల కార్మిక ఐక్య ఉద్యమం చేపట్టాలి...

- **ఐక్య ఉద్యమాల ద్వారా లేబర్ కోడ్ లను తిప్పి కొట్ట గలుగుతాం**
- **IFTU రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** IFTU ఆధ్వర్యంలో NTPC లేబర్ గేట్ ఎదురుగా కార్మిక సంఘాల పిలుపుమేరకు నిరసన కార్యక్రమం జరిగింది. నిరసన కార్యక్రమంలో లేబర్ కోడ్ లను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు, రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మోడీ ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా ఎలాంటి చర్చ లేకుండా పార్లమెంటులో కార్మిక చట్టాలను సవరించింది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించి ఆమోదించింది. ఆదానీ అంబానీ లాంటి కార్పోరేట్ శక్తులకు కార్మిక చట్టాలను తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించింది. ఈనాడు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం మోడీ చర్యలను నిరసిస్తూ బ్లాక్ డే ను విజయవంతంగా కొనసాగిస్తున్నది. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పిగా కార్మిక చట్టాలను సవరించే చర్యలను, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మోడీ ప్రభుత్వం విధానాలను తిప్పికొట్టాలంటే దేశంలో బలమైన విశాల ఐక్య ఉద్యమం జరగాలి. ఆ దిశగా కార్మిక వర్గం ఉద్యమాలలో కలిసి రావాలని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చైతన్యంతో ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో CPI ML మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, ఐ.ఎఫ్.టి.యు,జిల్లా నాయకులు ఆడెపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, పెండ్యాల రమేష్, కలవల రాయమల్లు, కోడిపుంజుల లక్ష్మి, గూడూరి వైకుంఠం, బత్తుల సదానందం, బత్తుల రాజన్న,ఎస్.డోమన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా విద్యాదికారి జనార్దన్ రావు మరియు ఇతర అధికారులతో కలిసి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు షూ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మొట్టమొదటి సారిగా షూ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం రాష్టంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటి సారిగా మన జిల్లాలో మన మానకొండూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది మన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ ప్రత్యేక చొరవ వల్ల రాష్టంలో మొదటి సారి మన జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు మోడల్ స్కూల్ లో చదువుతున్న 22318 మంది విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా షూ పంపిణీ చేయడం జరుగుతుంది ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ కి మరియు ఇందుకు సహకరించిన జిల్లా అధికారులకు నా యొక్క అభినందనలు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యకు మొదటి ప్రాధాన్యత అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న టీచర్ల సమస్యలను పరిష్కరించి ప్రమోషన్లు, బదిలీలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీకు పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా కల్పిస్తున్నాం ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి ఫలితాలు సాదించాలని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నాం కాబట్టే విద్యార్థులు బాగా చదువుకొని తల్లి దండ్రుల పేరు నిలబెడుతూ ఉన్నత స్థాయికి ఎదుగాలని కోరారు.

## కళ్యాణ చక్రవర్తిది ముమ్మాటికి హత్యే..?

- **న్యాయం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం**
- **తాము చెప్పినట్టే పిర్యాదు రాయాలంటూ సిఐ వత్తిడి**
- **విలేకరుల సమావేశంలో మృతిని బంధువుల ఆవేదన**

**ఖమ్మం, సెప్టెంబర్ 23 (పి సిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మా కుమారుడు కళ్యాణ చక్రవర్తి ది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్యేనని మృతిని తండ్రి మల్లినేని ప్రసాద్, బాబాయిలు మల్లినేని భాస్కర్, వెంకటేశ్వర్లు, మామయ్య వెంకటనారాయణ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మల్లినేని కళ్యాణ్ చక్రవర్తి (29) గతంలో ఖమ్మంలో ఉద్యోగం చేశాడు. ఆ సమయంలో తన స్నేహితులకు అప్పుగా డబ్బులు ఇచ్చాడన్నారు. ఈనెల 15న ఇందిరానగర్లో గతంలో తాను కిరాయి కున్న రూమ్ దగ్గరకు డబ్బుల వసూళ్లకు వెళ్లి అడిగినప్పుడు ఇద్దరు బుల్లెట్ పై బెదిరించారని కొందరు స్థానికులు చెప్పారని ఆరోపించారు. ఖమ్మం వచ్చిన కళ్యాణ్ చక్రవర్తి సాయంత్రం 4:15 గంటలకు కనస్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్ మీద నుండి పడి చనిపోతే రాత్రి 7:45 కి పోలీసులు సమాచారం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు ద్వారా మార్చురుకి తరలించారన్నారు. కానీ మృతుని తెల వెంట్రుకలు గోడపై అతికి ఉన్నాయని, రెండు కాళ్లు, చేయి విరిగిపోయి ఉన్నప్పటికీ ఆత్మహత్యగా సృష్టిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. కళ్యాణ్ చక్రవర్తి ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని అప్పు తీసుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేయడానికే ఖమ్మం వచ్చాడని అన్నారు. ఖమ్మం టూ టౌన్ లో ఆత్మహత్య కాదు ఇది హత్య అని ఫిర్యాదు చేయటానికి వెళితే అక్కడ సీఐ నేను చెప్పినట్టుగా ఫిర్యాదు రాసిస్తేనే తీసుకుంటామని చెప్పి ఫిర్యాదు తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎటువంటి విచారణ చేపట్టలేదని, మృతుని ఫోన్ కాల్ ఆధారంగా విచారం జరపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. తాము ఎంతటి న్యాయ పోరాటానికి సిద్ధమని, జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



# స్వర్గీయ సమ్మిరెడ్డికి ఘన నివాళులర్పించిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మాజీ వ్యవసాయం మార్కెట్ చేర్మెన్, దివంగత ఎమ్మెస్సార్ ప్రియ శిష్యుడు స్వర్గీయ.సమ్మిరెడ్డి దినకర్మ జమ్మికుంట లోని ప్రముఖ ఫంక్షన్ హాల్ లో కుటుంబసభ్యుల మరియు పలు రాజకీయ నాయకుల మధ్య నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివంగత నేత ఎమ్మెస్సార్ మనవడు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు పాల్గొని సమిరెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సమ్మి రెడ్డి - ఎమ్మెస్సార్ చిత్రపటాన్ని ఆవిష్కరించి సమ్మి రెడ్డి కుటుంబ సభ్యులకు బహుకరించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన సమ్మి రెడ్డి సంతాప సభ లో మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ, సమ్మిరెడ్డి రాజకీయ ప్రయాణం ఎంతోమందికి ఆదర్శమని, ఒక్కో మెట్టు ఎక్కి జమ్మికుంటలో మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం రాష్ట్ర రాజకీయాల్లోనే కీలకపాత్ర వహించే దిశగా కొనసాగిందని, ఎమ్మెస్సార్ ప్రియ శిష్యుడుగా సమ్మి రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని, సమ్మి రెడ్డి మరణం వ్యక్తిగతంగా ఎమ్మెస్సార్ కుటుంబానికి తీరని లోటని తెలియజేసారు.

# శ్మశాన వాటిక కబ్జాపై జిల్లా కలెక్టర్‌కు వినతి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని కాపువాడలో ముస్లిం శ్మశాన వాటిక కలదు, వక్ఫ్ బోర్డు రికార్డుల ప్రకారం ఇట్టి శ్మశాన వాటిక యొక్క పూర్తి విస్తీర్ణం 5-29(ఐదు ఎకరముల ఇరవై తొమ్మిది గుంటలు) కానీ శ్మశాన వాటిక యొక్క హద్దులలో చొరబడి చాలా మంది తమ ఇంటి నిర్మాణములను పొడిగించుకోవడం వలన ఇట్టి భూమి యొక్క విస్తీర్ణం 3-00 ఎకరలుగా మోఖా మీద కలదు అందులో పూర్తిగా సమాధులు వున్నాయి మిగతా 2-29(రెండు ఏకరముల ఇరవై తొమ్మిది గుంటలు) భూమి రికార్డులలో వుంది కానీ మొఖా మీద లేదు, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల (కపువాడ) ప్రక్కన గల ఓపెన్ ప్లేస్ వుంది, ఆ భూమి కూడా శ్మశాన వాటికకు సంబందించినది, అందులో కూడా గతంలో సమాధులు వుండేవి, గతంలో ఇట్టి భూమిని లెవెల్ చేసినందున సమాధులు వున్న విషయం ఏర్పడి లేదనీ కపువాడ ఏరియాకు చెందిన పెద్దలు చెబుతున్నారు, ఇట్టి ఖాళీగా వున్న భూమిలో సంబంధిత శాఖ నుంచి కేటాయింపులు జరిగినట్లు ఎలాంటి ముందస్తు అనుమతులు పొందకుండనే మున్నూరుకాపు సంఘ భవనం నిర్మించుటకు కరీంనగర్ నగర్ పాలక సంస్థ 15 లక్షల రూపాయలతో ఎస్టిమేషన్ తయారు చేసి ఎంపి ల్యాడ్ ఫండ్స్ తో ఇటీవలి కాలంలో టెండర్ పిలిచి ఒక ఎజెన్సీకు అప్పగించినారు, ఇట్టి విషయమై కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని కాపువాడ ముస్లిం శ్మశాన వాటిక భూమిని ల్యాండ్ సర్వే చెపించగలరని మరియు ఇట్టి సర్వే పూర్తి అయ్యే వరకు మున్నురుకాపు సంఘభవనము నిర్మాణము నిలుపుదల చేయుటకు కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ కు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రేవ్ యార్డ్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ఇమ్రాన్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రెహమాన్, మెంబర్ కలిమ్ పాల్గొనడం జరింగింది.

# యూట్యూబ్ న్యూస్ చానల్స్ అక్రిడేషన్ల జారీ కొరకు పలు సీనియర్ జర్నలిస్టుల రౌండ్ టేబుల్ సమావేశం...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సోమవారం హెూటల్ టూరిజం ప్లాజా లో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు,యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్, బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్కయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఎలాంటి చట్టబద్ధత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జిఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ, అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ నాయకులు విరహత్ అలీ, సోమయ్య, పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, సెప్టెంబరు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి కలిసి పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (27) దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన పి.ఊపేందర్ ఎస్సీ కార్పొరేషన్ కింద సబ్సిడీపై ఆటో మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన ఎం.మల్లా రెడ్డి తన ఇంటిని దౌర్జన్యంగా కూలగొట్టి ఆక్రమించుకోవడానికి తనను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. రామగుండం లోని కృష్ణ రామగుండం లోని కృష్ణ నగర్ కాలనీవాసులు ఏ.రాజేశం కృష్ణానగర్ లో ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గల్లీలో 30 అడుగుల రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణం చేశారని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇట్టి అక్రమ నిర్మాణాన్ని జిల్లా టాస్కోర్స్ కమిటీ , రామగుండం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన ఏ.లలిత తనకు 50% ఫిజికల్ డిసేబిలిటి ఉందని, తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఏ.బుచ్చమ్మ తమకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ లో ఉచిత విద్యుత్తు రావడం లేదని, కరెంట్ బిల్లు కూడా అధికంగా వస్తుందని, తన భర్త అనారోగ్యంతో ఉన్నారని, అధిక బిల్లు చెల్లించలేక పోతున్నామని తమకు గృహ జ్యోతి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ ట్రాన్స్ కో అధికారికి రాస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎస్సై శ్రీరాముల శ్రీను బలవన్మరణానికి కారకులైన జితేందర్ రెడ్డి మిగతా పోలీస్ కానిస్టేబుల్లను ఎస్సీ, ఎస్టీ చట్టప్రకారం వెంటనే అరెస్ట్ చేయాలి



**న్యాయవిభాగం హనుమకొండ, సెప్టెంబరు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిందితులు జితేందర్ రెడ్డి కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు శివ నాగరాజు సుభాని శేఖర్ల కు హైకోర్టు ఇచ్చిన ముందస్తు బేలు ను వెంటనే రద్దు చేయాలి, ఎస్సీ ఎస్టీ చట్ట ప్రకారం దళిత బాధిత కుటుంబానికి ఇవ్వవలసిన నష్టపరిహారంను వెంటనే ఇవ్వాలి. ఎస్ఐ శ్రీను భార్యకు గ్రూప్ వన్ స్థాయి ఉద్యోగం ఇవ్వాలి. ఈరోజు హనుమకొండలోని నక్కలగుట్ట లో గల హరిత హెూటల్లో సాయంత్రం ఆరు గంటలకు దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనును బలవన్మరణానికి కారకులైన సిఐ కంది జితేందర్ రెడ్డి కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు, శివ నాగరాజు, సుభాని, శేఖర్లను కఠినంగా శిక్షించాలని వెంటనే అరెస్ట్ చేసి బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి కుల అసమాన తల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గురుమిళ్ళ రాజు అధ్యక్ష వహించగా ముఖ్య అతిథులుగా విసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ కే ఏ ఎంపిఎస్ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, సీనియర్ న్యాయవాది బండి మొగిలి, తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మిద్దెపాక ఎల్లయ్య, ధర్మసమాజ్ పార్టీ నాయకులు కేడళ ప్రసాద్, మానవహక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ రాజు, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు రాజేందర్, టీఎస్ డీఎస్ ఏ రాష్ట్ర కన్వీనర్ ఏ క్రాంతి కిరణ్, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గన్నారం సరోజన, సిపియుఎస్ఐ నాయకులు గడ్డం శరత్, బి సి ఎఫ్ నాయకులు సుధమల్ల అశోక్, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, విసికె రాష్ట్ర నాయకులు మచ్చ దేవేందర్, ట్రైబల్ జెసి నాయకులు పోరిక ఉదయ్ సింగ్, సుశ్రుతా దేవర్స్ తల్లి కోమలక్క, దళిత బాధితులు కృష్ణవేణి, శంకరమ్మ, బహుజన కులాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సాంబయ్య, మాజి కార్పొరేటర్ జోరిక రమేష్, దళిత ఎస్ ఐ శ్రీరాములు శీనును వేధింపులకు గురిచేసిన నిందితులు ప్రధానంగా రెడ్డి అగ్రకులానికి చెందిన వారు కాబట్టి వారిని కాపాడడానికి అన్ని వ్యవస్థలు పనిచేస్తున్నాయని ఒక ఎస్సై తన చావుకు కారణం పై నిందితులని మరణవాంగ్మూలం ఇచ్చినా దానిని పట్టించుకోకుండా హైకోర్టు బెల్ మంజూరు చేయడంతో దళిత బాధితులకు న్యాయం జరుగుతుందనే ఒక ఆశ కూడా లేకుండా పోయింది అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పలనా ప్రజాస్వామ్యం అంటూ ఏడవ హామీ ఇచ్చిందని దళిత ఎస్సై విషయంలో అది అమలు కావడం లేదని నిందితుడు సిఐ జితేందర్ రెడ్డిని కాపాడానికే మొగ్గు చూపుతున్నారని తేలిపోయిందని అన్నారు ఇప్పటికైనా పై డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా దళిత ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తానని తెలిపారు.

# డంపింగ్ యార్డ్ తరలింపు దీక్షలకు పలు సంఘాల సంఘీభావం



**ఖమ్మం, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** స్థానిక దానవాయిగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను తరలించాలని గత నాలుగు రోజులుగా పార్టీలకతీతంగా డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలకు సోమవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీరనారీమణుల ఆశయ సాధన సమితి లు సంఘీభావం ప్రకటించాయి . ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఉపాధ్యక్షురాలు త్రివేణి , గౌరవ సలహాదారులు పుల్లూరు నాగయ్య లు ఈ సందర్భంగా మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజానీకం పడుతున్న బాధలను వెల్లడించారు . ప్రజల కోరిక మేరకు ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు భవాని , జ్యోతిలు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డికి చేనేత కార్మికులు పాలాభిషేకం

**- డిసిసి వీవర్ సెల్ అధ్యక్షులు ఆడెపు సంపత్**



**టేకుమట్ల23(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో డిసిసి వీవర్ సెల్ అధ్యక్షులు ఆడపు సంపత్ ఆధ్వర్యంలో చేనేత సంబరాల కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులు రాష్ట్ర ముఖ్యమంత్రి కి పాలాభిషేకం చేశారు అనంతరం డిసిసి వివర్ సెల్ అధ్యక్షులు ఆడెపు సంపత్ పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు 30 కోట్ల రూపాయల రుణమాఫీతో పాటు త్రిఫ్ట్ పథకం కింద 290 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకుగాను, నేషనల్ హైండ్ లూమ్ ఇన్నిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీని ప్రారంభించి దానికి శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ పేరును నామకరణం చేయడం , చేనేత కార్మికుల పట్ల ముందుచూపుతో వారి కుటుంబాలలో రుణ విముక్తిని చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టేకుమట్ల మండల చేనేత కార్మికుల తరఫున వారికి మాయొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మా చేనేత కార్మికులు ఆయనకు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ యొక్క సంబరాల్లో పోలు రమేష్ మచ్చగిరి సారయ్య, వంగ నరేష్, దుడం రాములు, కోమాకుల చిరంజీవి, పలవేణి సంపత్, బొద్దుల రాజు, పెంట రంజిత్ సహా మహిళా చేనేత కార్మికురాలు పాల్గొన్నారు .

# ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్



**బయ్యారం, సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలంలో నామాలపాడు వద్ద ఉన్నటువంటి ఏకలవ్య గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సందర్శించారు. నేరుగా విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్నటు వంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య,ఆహారం, మౌలిక సదుపాయాలు అందించాలని ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి సూచించారు. త్రాగునీరు అవసరాల కనుగుణంగా ఉపయోగించే నీరు భోజనం పై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. వాతావరణం ప్రతికూల పరిస్థితులు ఎక్కువగా ఉన్న స్థితిలో విద్యార్థులు తీసుకునే భోజనంలో ఎలాంటి తేడా వచ్చిన త్రాగునీటి సమస్య వచ్చిన విద్య ప్రమాణాలు తగ్గిన అధికారులను ఉపయోగించింది లేదని హెచ్చరించారు. ఏమైనా సమస్య ఉత్పన్నమైతే కలెక్టర్ లేదా ప్రజాప్రతినిధుల మైన మాకు వెంటనే తెలపాలని సూచించారు. అనంతరం కాసేపు విద్యార్థులతో మాట మంతి నిర్వహించారు. అనంతరం భోజనం తయారీశాలను పరిశీలించారు. ఈ తనిఖీలో ఎంపీ తో పాటుబయ్యారం పాక్స్ డైరెక్టర్ సీతారాం రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పోలెబోయిన వెంకటేశ్వర్లు,బొగ్గరపు నాగేశ్వరరావు,చాట్ల వెంకన్న,సంపత్, గోపాల్, ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ధనరాజ్, కబడ్డీ కోచ్ అనిల్ కుమార్,ఇతర పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# శాతవాహన ట్రైన్‌లో అనాధ శవం

**వరంగల్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంజన్ నుంచి ఐదో కోచ్ సీట్ నెంబర్ ఒకటి రెండు మూడుల లో చనిపోయిన అతని వయసు 45 50 మధ్యలో ఉండవచ్చు నల్లని దుస్తులు ధరించి ఉన్నాడు అతని గురించి ఎవరిని అడిగినా మాకు తెలవదు అన్నారు. శాతవాహన ట్రైన్ సికింద్రాబాద్ నుండి బయలుదేరినప్పటి నుండి అతను సీటులో పడుకొని ఉన్నాడు అని అనుకున్నారు కానీ వరంగల్ దాటిన తర్వాత ఇద్దరు టీసీలు వచ్చి లేపగా అతను చనిపోయినట్టు నిర్ధారించినారు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ కు సమాచారం ఇచ్చినారు.



## శంకరపట్నంలో రైతు వేదిక, రుణమాఫీ చర్చపై మీడియా సమావేశం: కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మీడియా సమావేశం.రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మవద్దు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసింది ఇప్పటివరకు ఈ శంకరపట్నం మండలంలో 5040 మంది రైతులకు 36కోట్ల పై చిలుకు రైతు రుణమాఫీ జరిగింది ఇంకా మూడు వేల పై చిలుకు రైతులకు రుణమాఫీ జరుగలేదు అందులో 1050 మంది ఒక్క ఇండియన్ బ్యాంకులో కాలేదు రాష్ట్ర వ్యాప్తంగా ఇండియన్ బ్యాంకు లో సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ జరుగలేదు త్వరలోనే మిగిలిన రైతులకు రుణమాఫీ జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది కొంతమంది చాతకానీ నాయకులు రైతులకు అబద్దపు ప్రచారాలు చేస్తున్నారు పది సంవత్సరాలు అధికారంలో ఉండి రుణమాఫీ చేయనివారికి మా ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదు మీ అబద్దపు మాటలకు అవినీతి చేష్టలకు ప్రజలు బుద్ది చెప్పిన ఇంకా మారకుండా అబద్దపు మాటలతో పబ్బం గడుపుతున్నారు కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే మిడ్ మానేరు, అనంతగిరి, రంగనాయక సాగర్, కొండపోచమ్మ, మాల్లన్నసాగర్, ప్రాజెక్ట్ లకు నీరు నింపడం జరిగింది కానీ మాజీ మంత్రి హరీష్ కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీరు వచ్చాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇకనైనా ఈ అబద్దపు ప్రచారాలుమానుకోకపోతేప్రజలేబుద్ధి చెబుతారు అని హెచ్చరించారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**దామెరా, సెప్టెంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** అక్రమంగా 1.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని సోమవారం తరలిస్తుండగా పట్టుకున్నట్లు దామెర పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా దామెర ఎస్ఐ మాట్లాడుతూ.. మండల పరిధిలోని కోగిల్వాయి గ్రామం నుండి గోనెల సదానందం (40) తండ్రి పోసాలు, వంగపహాడ్ గ్రామానికి చెందిన అతడు మోటార్ సైకిల్ (హోండా యాక్టివా) పై అక్రమంగా తరలిస్తుండగా తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో నూతన పెట్రోల్, డీజిల్ బంకులను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి




**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ శివారులో గల క్రాస్ రోడ్డు నందు పిఏసిఎస్ ఆధ్వర్యంలో నూతన డీజిల్ పెట్రోల్ బంకులను ప్రారంభించారు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ,పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు.రైతులకు వాహనదారులకు అనువైన ప్రదేశం ఊకళ్ళు ఎక్స్ రోడ్ లో డిజిల్ బంకును ప్రారంభించినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు. డీజిల్ బంక్, పెట్రోల్ బంక్ వలన గుర్తురు,కానాపురం,ఊకళ్ళు ప్రాంతాలలో ఉన్న తండవాసులకు ట్రాక్టర్ ఓనర్లకు ఈ బంకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. డీజిల్ బంకునుండి కారులో డీజిల్ నింపుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బంకులను ప్రారంభించారు. అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ సొసైటీ ద్వారా వచ్చే లాభాలను, ఏర్పాటు చేస్తున్న విధానాలను శాసనసభ్యురాలు కి విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ సొసైటీ వెంకటేశ్వర్లు, రాయపర్తి సొసైటీ చైర్మన్ రామచంద్రారెడ్డి,డైరెక్టర్లు,పరిసర ప్రాంతాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి నాగపూర్ నేషనల్ హైవే అలాట్మెంట్ మార్చాలని సర్వే నెంబర్ 218 రఘునాధపాలెంలో ప్లాట్లు కోల్పోతున్న బాధితులు ఆందోళన



**ఖమ్మం, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జిల్లా లోని రఘునాధపాలెం మండలం , రఘునాధపాలెం గ్రామ సర్వే నెం.218లోని ప్రభుత్వం ద్వారా R.D.S.No.B/1529/2007లో శాంక్షన్ చేసి , 2018వ సంవత్సరంలో 725 మందికి ఇంటి స్థలాలు ఎలాట్ మెంట్ చేసి పట్టాలు ఇచ్చారని , మాకు పట్టాలు వచ్చిన వెంటనే ఇండ్ల నిర్మాణం చేయు నిమిత్తం బేస్మెంట్లవరకు తల ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు చేశామని , కాని ఈ ఏరియాలో కరెంట్ సౌకర్యం , నీటి సౌకర్యం లాంటి కనీస సౌకర్యాలు లేకపోవడం వలన మరియు కోవిడ్ – 19 లాక్ డౌన్ కూడా ఇదే సమయములో రావడంతో మా అందరికి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో ఇండ్ల నిర్మాణం చేయలేకపోయామని రఘునాధపాలెం సర్వే నెం.218లోని ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు కోల్పోతున్న బాధితులు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టి అట్టి విషయాన్ని అధికారులకు తెలియజేశారు . ప్రభుత్వ సహకారం కోరగా, గత ప్రభుత్వం వారు ఇంటి నిర్మాణానికి Jo Ee రూ.3.00 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించియున్నారు . NH తదుపరి వచ్చిన కొత్త ప్రభుత్వంలో మాకు న్యాయం జరుగుతుందని ఎదురు చూచుచుండగా మాకు కేటాయించిన స్థలాల ప్రాంతం గుండా “నాగపూర్–అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే” నిర్మించుటకు గాను సర్వే జరిగినది . ఈ రోడ్ నిర్మాణం మా స్థలాల గుండా పోవుట వలన నిరుపేదలమైన మాకు తీవ్ర అన్యాయం జరుగుతుంది . అతి నిరుపేదలమైన , రోజువారీ కూలీలలమైన మాకు ప్రభుత్వం ఇచ్చిన ఈ స్థలాలు తప్ప వేరే ఏవిధమైన ఆధారము లేదు . కావున ప్రస్తుతం అట్టి ప్లాట్ల యందు “అమరావతి నాగపూర్ హైవే” వెళ్ళుటకు గాను సర్వే జరిగినది – దీనికి సంబంధించి రోడ్డు క్రింద మా ప్లాట్స్ పోకుండా అలైన్ మెంట్ మార్పు చేయుట గాని లేదా రొడ్డు క్రింద పోవు ప్లాట్ ఓనర్స్కు రీసర్వే చేసి కంపెన్సేషన్ గాని లేదా ఆయొక్క స్థలానికి దగ్గరలో మాకు ప్లాట్స్ ఇచ్చి రూ.5 లక్షలు గృహనిర్మాణానికి ఇప్పించగలరని కోరారు .

## స్మార్ట్ సిటి పనులు మార్చ్ 25 వరకు పూర్తి చేయాలి

### - కరీంనగర్ నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 23(పీసీడబ్ల్యూన్యూస్):** స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో చేపట్టిన 47 అభివృద్ధి పనుల పై సుధీర్ఘ చర్చ. పూర్తైన ప్రాజెక్టు పనులు, పెండింగ్ ప్రాజెక్టు పనుల పై ఆరాసలహాలు, సూచనలతో అధికారులు, ఏజెన్సీ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ. సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు, ఆర్వీ కన్సల్టెన్సీ అధికారులు, వివిధ ప్రాజెక్టుల ఏజెన్సీ కాంట్రాక్టర్లు. మార్చ్ 25 డేట్ లైన్ ప్రకారం పెండింగ్ ప్రాజెక్టు పనులన్ని వేగవంతంగా పూర్తి చేయాలి: కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్. చివరి దశకు చేరిన ప్రాజెక్టు పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి. మార్చ్ 25 డేట్ లైన్ ప్రకారం కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో చేపట్టిన ప్రాజెక్టుల పనులన్ని వేగవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల పై సోమవారం రోజు ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆర్వీ కన్సల్టెన్సీ అధికారులు, వివిధ ప్రాజెక్టుల ఏజెన్సీ కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం జరిగింది. స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లోని 47 ప్రాజెక్టు అభివృద్ధి పనుల పై కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులతో సూదీర్ఘంగా చర్చించారు. పనులు పూర్తైన ప్రాజెక్టుల పనులతో పాటు పెండింగ్ ప్రాజెక్టు పనులు, అభివృద్ధి దశలో ఉన్న పనుల పై ప్రాజెక్టు వారిగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా 24/7 వాటర్ సప్లై మల్టిపర్పస్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, డిజిటల్ లైబ్రరీ, కాశ్మీర్ గడ్డ, బుల్ సెమన్ సెంటర్ సమీకృత మార్కెట్లు, టవర్ సర్కిల్ అధునీకరణ, రేయిన్ వాటర్ హార్ వేస్టింగ్, స్మార్ట్ ఈ క్లాస్ రూమ్స్, ధోభీఘూట్ తదితర ప్రాజెక్టు అంశాల పై అధికారులకు సలహాలు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు పనులన్నీటిని 25 మార్చి డేట్ లైన్ ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడ పనులను నిలిపివేయకుండా యధా విధిగా ప్రాజెక్టుల వారిగా పనులన్ని కొనసాగించాలని అన్నారు. ఇప్పటి వరకు స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో 750 కోట్ల రూపాయల ప్రాజెక్టుల పనులన్ని పూర్తయ్యాయని, 250 కోట్ల రూపాయల ప్రాజెక్టుల పనులు అభివృద్ధి దశలో ఉన్నాయన్నారు. ఒకటి రెండు ప్రాజెక్టుల పనులు మాత్రం పెండింగ్ లో ఉన్నాయని... వాటిని కూడ ప్రారంభం చేసి పూర్తి చేయాలని ఆర్వీ కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం చివరి దశలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. మల్టిపర్పస్ పార్క్ చివరి దశ పనులతో పాటు పద్మానగర్ సమీకృత మార్కెట్ పూర్తి చేయాలని కోరారు. త్వరగా కాశ్మీర్ గడ్డ సమీకృత మార్కెట్ పనులు ప్రారంభం చేసి... వేగవంతం చేయాలన్నారు. 24/7 వాటర్ సప్లై పాయిలెట్ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి... ప్రారంభంకు సిద్ధం చేయాలన్నారు. దానికి ముందే ట్రయల్ రన్ పనులు ప్రారంభం చేసి... విజయవంతం చేయాలని ఆదేశించారు. పలు ప్రాజెక్టుల పనుల్లో ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదుల ప్రకారం ఎక్కడెక్కడైతే క్రిటికల్ గ్యాప్స్ ఉన్నాయో వాటిని అసంపూర్తిగా వదిలేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడ ప్రాజెక్టుల పనులు పెండింగ్ లేకుండ చూసి నగర అభివృద్ధి అందరు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్ కుమార్, డీఈలు వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్, అయూబ్ ఖాన్, శ్రీనివాస్, ఆర్వీ అధికారి సందీప్, ఏఈలు వివిధ ప్రాజెక్టుల ఏజెన్సీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## హలో మాల... ఛలో హైదరాబాద్

### - మేడి అంజయ్య ప్రధాన కార్యదర్శి జాతీయ మాల మహానాడు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 23(పీసీడబ్ల్యూ న్యూస్):** జాతీయ మాలమహానాడు రాష్ట్ర విస్తృత సమావేశం. 24 వ తేది మంగళవారం రోజున ఉదయం 11:00 లకు హైదారాబాద్ లోని బొరబండలో గల సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ నందుజాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గానికి, జిల్లా అద్యక్ష కార్యదర్శి నాయకత్వానికి డివిజన్, మండల ముఖ్య నాయకత్వానికి ఇదే ఆహ్వానం రాష్ట్రంలో మాలలపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనడానికి, రాజకీయ, న్యాయ పోరాటానికి సన్నదం కావడానికి మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించడానికి క్రియాశీలకంగా ఉన్న మాలమహానాడు నాయకులు 33జిల్లాల నుండి ప్రతి ఒక్కరూ పేరు పేరున తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## జిల్లాలోని మీ సేవా కేంద్రాల్లోని సమస్య పరిష్కారం: ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్



**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కొన్ని రోజుల నుంచి ఎస్డిసి సర్వర్ సమస్య వల్ల, మీసేవ సర్వీసెస్ లో సాంకేతిక సమస్యలు వచ్చాయి.రెవెన్యూ కార్యాలయంలో మీసేవ నిర్వాహకులు దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురి అయ్యారని, జూలై 10 నుండి సెప్టెంబర్ 12 మధ్య తేదీలలో వివిధ సర్టిఫికెట్ ల కోసం అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్‌లకు మీసేవ యాక్సెస్‌పై సాంకేతిక సమస్య ప్రభావం చూపిందని దీని వలన పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్‌ల బ్యాక్‌లాగ్ ఏర్పడిందని అట్టి సమస్య పరిష్కరించబడినదని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.దీన్ని పరిష్కరించడానికి ఈఎస్డి మీసేవ పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లికేషన్‌లను మీ సేవ కేంద్రం ఆపరేటర్స్ లాగిన్‌లకు తిరిగి పంపించటం జరిగిందని మరియు దరఖాస్తుదారులకు సూచనలతో కూడిన సమాచారాన్ని ఎస్ఎంఎస్ రూపంలో పంపించటం జరిగిందని దరఖాస్తుదారులు ఎక్కడైతే మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నారో అక్కడి మీసేవ కేంద్రానికి వెళ్లి సంబంధిత పత్రాలతో అప్లోడ్ చేయించుకోవాలని మరియు మీ సేవ ఆపరేటర్లు లు తప్పనిసరిగా పత్రాలను మళ్లీ అప్‌లోడ్ చేసి సమర్పించాలని సంబంధిత అధికారులు సమర్పించిన దరఖాస్తులను సమీక్షించి వాటిని ఆమోదిస్తారన్నారు. పునఃసమర్పణకు ఎటువంటి ఛార్జీలు ఉండవని సెప్టెంబర్ 13, 2024 తర్వాత దరఖాస్తులు సాధారణంగా ప్రాసెస్ చేయబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సోమవారం మేనేజర్ బయ్యారం, గార్ల, డోర్నకల్ మండలాల లోని మీ సేవా కేంద్రాలలో ఆపరేటర్లు నిర్వహిస్తున్న ధరఖాస్తుల అప్ లోడ్ ప్రక్రియను పరిశీలించారు.

## క్రాప్ లోన్ ఇవ్వడం లేదని బ్యాంక్ మేనేజర్‌పై గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు

- మొదటి విడత రుణమాఫీ అయినప్పటి నుండి బ్యాంకు చుట్టూ తిట్టుకుంటున్న మేనేజర్
- తనను కలవాలంటే కలెక్టర్ పర్మిషన్ కావాలంటూ రైతులను కలవకుండా అవమానిస్తున్న మేనేజర్



**వరదన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రైతుల పట్ల ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతు రుణమాఫీ మొదటి విడుదల జరిగినప్పటికిని అప్పటినుండి పంట రుణాన్ని రెన్యువల్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ రైతుల పట్ల నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తూ రైతులు తనను కలవాలని చాంబర్లోకి వెళ్లాలంటే కలెక్టర్ పర్మిషన్ కావాలని వ్యంగంగా మాట్లాడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్లులో ఫిర్యాదు చేసినట్లు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన అకోజు సాంబయ్య తెలిపారు. ఆ రైతుకు వ్యవసాయ రుణమాఫీపై ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రుణమాఫీ మొదటి విడతలో.95,027 రూపాయలు ప్రభుత్వము నుండి మంజూరైన తేదీ.18/07/2024. రుణమాఫీ వచ్చిన కూడా 9500. రూపాయలు వడ్డీ కూడా చెల్లించనైనది .మిగిలిన మొత్తాన్ని రైతుతో బ్యాంకులో జమ చేయించుకుని పట్టించుకోని బ్యాంకు అధికారులు ఇంతవరకు రుణం మంజూరు చేయడం లేదని మేనేజర్ ని ఎన్నోసార్లు కలిసిన కూడా ఇంకా టైం పడుతుందంటూ 50 రోజులు గడిచిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదని కొందరు మధ్యవర్తుల వల్ల మాత్రమే పనులవుతున్నాయని నిజ అర్హులైన రైతులు ఎన్నోసార్లు తిరిగినప్పటికీ బ్యాంకు చుట్టూ తిప్పుతూ తన తన చాంబర్ లోకి రావాలంటే కలెక్టర్ పర్మిషన్ తీసుకొని రావాలని. బ్యాంకు మేనేజర్ రైతులపై దురుసుగా ప్రవర్తించడం జరుగుతుంది. రైతులను నెట్టివేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని. బ్యాంకులో రైతులకు జరుగుతున్న తీవ్ర ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

## కారు చీకట్లను చీల్చిన వెలుతురు సూర్యుడు మహమ్మద్ ప్రవక్త

### - మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్



**కరీంనగర్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహనీయ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని సందర్భంగా రేకుర్తి కంటి ఆసుపత్రి వెనుక ఫాతిమా మస్జీద్, షేఖాన్ మస్జిద్ లలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై ఆధ్యాత్మిక సదస్సు జల్సా రహమతుల్ లీల్ ఆలమీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, అజ్ఞాన అంధకారంలో నెలకొన్న మరు భూమి ఎడారి అరబ్ సామ్రాజ్యంలో కారు చీకట్లను తీర్చి వెలుగు రేఖలపై నడిపించిన వెలుతురు సూర్యుడు మహమ్మద్ ప్రవక్త అని, ప్రవక్త జీవితం, ఆయన చెప్పిన ప్రవచనాలు యావత్తు మానవాళికి దిక్సూచి అని, ప్రవక్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవితం గడిపినప్పుడే మానవ జన్మకు సార్ధకత లభిస్తుందని మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ముఫ్తి ఘియాస్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త లేకుంటే ఇస్లాం లేదని, ఇస్లామీయ జీవన విధి, విధానాలను చూపించిన గొప్ప మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని చెప్పారు. క్రీస్తు శకం 1500 సంవత్సరాల క్రితం ఈ ప్రపంచంలో మనిషిని, సాటి మనిషిగా ప్రేమించలేని విధంగా, బీదల హక్కును గుంజుకుని తినేల, ఆడ పిల్ల పుడితే సజీవంగా సమాధి చేసేటువంటి అజ్ఞాన అంధకారంలో ఉన్న ఈ ప్రపంచాన్ని వెలుగు రేఖలపై నడిపించిన గొప్ప సంఘ సంస్కర్త, వెలుతురు సూర్యుడు మహమ్మద్ ప్రవక్త అని, ఆయన జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని కొనియాడారు. మహమ్మద్ ప్రవక్త కేవలం ముస్లింలకు మాత్రమే ప్రవక్త కాదని, యావత్తు భూ ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్క జీవికి ఆయన ప్రవక్త అని తెలిపారు. ఆయన జీవిత చరిత్రను సమాజంలో ఉండబడే అన్ని ధర్మలా, మతాల, కులాల, వర్గాల వారికి తెలియ పర్చాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ ఆధ్యాత్మిక సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మస్జిద్ ఫాతిమా హాఫిజ్ అహ్మద్ హిప్జి, మస్జిద్ షేఖాన్ ఇమామ్ హాఫిజ్ షేఖ్ ఫరీదొద్దిన్, మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కార్యకర్తలు ముఖరం, తౌహీద్, మహమ్మద్ రఫీ, అబ్దుల్ రాఫె, ముఖరం తదితరులు ఉన్నారు.

# తిరుమల లడ్డు కల్తీ అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా..?

● కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలి.. ● టీటీడీ లడ్డు కల్తీ దురదృష్టకరం.. ● ఈ ఘటనపై విచారణ జరిపి నిగ్గు తేల్చాలి.. ● బాధ్యులను కఠినంగా శిక్షించాలి.. పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి.. ● కేంద్రంపై బండి సంజయ్ ఒత్తిడి తీసుకురావాలి.. ● బిజెపి తరపున టీటీడీ మెంబర్లుగా వ్యవహరించిన వారిని పార్టీ నుంచి బహిష్కరించే బాధ్యత బండి సంజయ్ తీసుకోవాలి.. ● కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 23(పీసీడబ్ల్యూ న్యూస్):** తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ జరగడం అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమలలో లడ్డు కల్తీ కావడం, దీనికి సంబంధించిన అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయని ఆరోపించారు.సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ వ్యవహారం జరగడం దుర్మార్గమైన చర్యగా దుయ్యబట్టారు. గతంలో టిటిడి పాలకమండలి సభ్యులుగా 24 మందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా 52 మందిని, నలుగురిని ఎక్స్ ఆఫీసియో మెంబర్లుగా నియమించారని చెప్పారు. ఇందులో ఎక్కువ శాతం కేంద్ర మంత్రులు, బిజెపి ముఖ్య మంత్రులు, బిజెపి నేతలు సిఫార్సు చేసిన వారిని నియమించారని ఆరోపించారు. లడ్డు తయారీకి ఉపయోగించే నెయ్యి, ఇతర సరుకుల కొనుగోలు ప్రక్రియ బోర్డు సభ్యులు పర్యవేక్షిస్తుంటారని, వారికి దానిపై పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. పర్యవేక్షణ లేకుండా కల్తీ వస్తువులతో లడ్డులు తయారు చేయడం దారుణమని పేర్కొన్నారు. టిటిడి బోర్డు మెంబర్లకు తెలియకుండా లడ్డు కల్తీ ఎలా జరిగిందో, దీనికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో అంటగాగిన విషయం ప్రజలందరికీ తెలుసు అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గత వైఎస్ఆర్సిపీ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. టీటీడీ పాలకమండలిలో బిజెపి వాళ్లే ఎక్కువ శాతం ఉన్నారని, నెయ్యి, ఇతర సరుకుల కొనుగోళ్లకు సంబంధించిన నిర్ణయాల్లో వీరిదే కీలక పాత్ర ఉంటుందని ఆరోపించారు. లడ్డు తయారీలో ఏమేం వాడుతున్నారో.. నాణ్యతగా తయారు చేస్తున్నారా.. లేదా.. పర్యవేక్షించాల్సిన బాధ్యత టిటిడి బోర్డు మెంబర్లకు ప్రధానంగా ఉంటుందని పేర్కొన్నారు. కనీసం దానిపై దృష్టి పెట్టకపోవడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. లడ్డు కల్తీ సంబంధించిన అపచారానికి బిజెపి పెద్దలు, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా.. అని ప్రశ్నించారు. లడ్డూల తయారీలో నాణ్యత ప్రమాణంలో పాటు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సింది ఉంటుందని పేర్కొన్నారు. ఆ సోయి అప్పటి అప్పటి వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం, బిజెపి పెద్దలకు లేకపోవడం వల్లే ఇలాంటి వ్యవహారం బయటకు వచ్చిందని తెలిపారు. భక్తుల ప్రజల మనోభావాలతో బిజెపి వాళ్లు ఆటలాడుకోవడం ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ లడ్డు కల్తీపై స్టేట్మెంట్లు ఇవ్వడం కాకుండా, ఈ వ్యవహారంపై విచారణ త్వరగా జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఆ సమయంలో బిజెపి తరఫున టీటీడీ పాలకవర్గ సభ్యులుగా వ్యవహరించిన వారిని పార్టీ నుంచి బహిష్కరించే బాధ్యత బండి సంజయ్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లడ్డు కల్తీ వ్యవహారంలో వారి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ఆరోపించారు. బండి సంజయ్ బిజెపి అధిష్టానంతో ఇలా చేయించే దమ్ము.. ఉందా అని ప్రశ్నించారు. దోషులను కఠినంగా శిక్షించేలా చూడాలని సూచించారు. లడ్డు కల్తి వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే నిజా నిజాలు నిగ్గు తేల్చేందుకు కేంద్ర స్థాయిలో విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి దోషులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డూనూ చివరకు కల్తీ చేయడం నీచమైన చర్య అని మండిపడ్డారు. దేశంలోని ప్రముఖ ఆలయాల్లో ప్రముఖ ఆలయాల్లో లడ్డూలు, ప్రసాదం తయారీలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఘటన జరిగిన తర్వాత బాధపడడం కాకుండా, ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన అంశాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. తిరుమలలో లడ్డు కల్తీ లాంటి ఘటనలు ఇకముందు రాబోయే రోజుల్లో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

# భారాస, భాజపా నిరుద్యోగ రాజకీయ నాయకులు విలీన గ్రామాలు ప్రజలను మభ్యపెడుతున్నారు

**- పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**



**కరీంనగర్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనం కానున్న గ్రామాలను ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్, బిజెపి, నాయకులు గతంలో జరిగినటువంటి విలీన గ్రామాలకు ఈ గ్రామాలకు ఏం తేడా ఉన్నదో గమనించవలసిందిగా వాళ్ళ విజ్ఞతకు వదిలేస్తున్నా ప్రస్తుతం దేశం యావత్తు పట్టణీకరణ వైపు పయనిస్తున్న సందర్భంలో ఈ రోజు వున్న పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల అభివృద్ధి కొరకు, మన మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకునే నిర్ణయాన్ని కరీంనగర్ పట్టణ పౌరుడిగా హర్షంవ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నాం, కరీంనగర్ పాలక సంస్థ రాబోయే రోజుల్లో మహానగర పాలక సంస్థగా మారనున్న తరుణంలో పట్టణ ప్రాంతాల పోటీ సందర్భంగా రాష్ట్రంలో అతిపెద్ద నగరంగ అవతరిస్తున్న సందర్భంగా రాబోయే రోజుల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన ప్రకారంగా మన పట్టణ ప్రాంతము ఇండస్ట్రీలు, డెవలప్మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, డెవలప్మెంట్ దిశగా యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలనే అభివృద్ధి చెందాలని ఒక మంచి ఆలోచనతో మంత్రి తీసుకుంటున్న నిర్ణయాన్ని హర్షించవలసిందిగా కోరుతున్నాననీ, గత కొన్ని సంవత్సరాలుగా అనేక గ్రామాలు రియల్ ఎస్టేట్ రంగంలో భూమి విలువ పెరుగుతున్న సందర్భంగా, మన గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలే అభివృద్ధి చెందుతూ ఉద్యోగ అవకాశాలు ఫ్యాక్టరీలు వస్తాయి, కాబట్టి ఇప్పుడున్న పరిస్థితుల్లో కరీంనగర్ నగర పాలక సంస్థలో 6 గ్రామాలు ఒక మున్సిపాలిటీ విలీనం చేయాలనే ప్రక్రియకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రపోజల్ పంపితే, కొంతమంది తెరాస , భజపా రాజకీయ నిరుద్యోగ నాయకులు తమ స్వలాభం కోసం గ్రామ ప్రజలను మాభ్యపెడుతున్నారు, నగర పాలక సంస్థకు అనుకొని బొమ్మకల్, దుర్షేడ్ గోపాల్ పూర్, చింతకుంట, మల్కాపూర్, లక్ష్మీపూర్ , కొత్తపల్లి మున్సిపాలిటీ.. పట్టని కరణలో భాగంగా దాదాపు 10 కిలోమీటర్ల పరిధిలోని ఈ గ్రామాలు పట్టణాల్లో కలిసి విధంగానే ఉన్నాయి చాలా భూములు ప్లాట్లు చేసి వెంచర్లు వేసి, ఇండిపెండెంట్ గృహాల నిర్మాణాలకు కూడా జోరందుకున్నాయి, పట్టణంలో భాగంగా మారింది మరియు విలీనం వలన గ్రామ ప్రజలకు నగరపాలక సంస్థకు అందే సదుపాయాలు అందుతాయి రోడ్లు, డ్రైనేజీలు ,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు, ఈ విధంగా స్వచ్ఛమైన త్రాగునీరు, శానిటేషన్, వీధి దీపాలు, అన్ని రంగాలలో ఆ గ్రామాలు డివిజన్ లుగా రూపు రేఖలు మారి ముందుకు పోతుంది, మరియు భవిష్యత్తులో అభివృద్ధి చెంది ఒక మహానగరంగా ఏర్పడడానికి తోడ్పడు అవుతుంది. కాబట్టి కావాలని ప్రజలను రెచ్చగొడుతున్నారు ఈ వీలిన గ్రామాల 90% ప్రజలు ఈ విలీనంతో ఆనందంగా ఉన్నారు, కొంతమంది విలీన గ్రామాల ప్రజలు పట్టణంలో విలీనం చేయాలని కలెక్టర్ కి కూడా వినతి పత్రంలు ఇవ్వడం జరిగిందని, గతంలో ఇదే నాయకులు 2019లో 8 గ్రామాలు నగరపాలక సంస్థ కరీంనగర్ లో కలిపినప్పుడు ఎక్కడో దూరంగా ఉన్నా సదాశివపల్లి ,వల్లంపాడు గ్రామాలు కలిపినప్పుడు వారు వ్యతిరేకత ఎందుకు చూపలేదనీ ఇప్పుడు రాజకీయం చేయడంలో వీరి అంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని, కాబట్టి మంచి పనికి వీలిన ప్రక్రియకు అందరు ముందుకు వచ్చి ఆమోదం తెలిపాలని తద్వారా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ పేర్కొన్నారు, ఇట్టి కార్యక్రమంలో మహమ్మద్ అమీర్, కొండ హరీష్, రొల్ల సతీష్ , మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు ఆదేశం**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 23(పీసీడబ్ల్యూ న్యూస్):** సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ , మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణిలో మొత్తం.267.వినతులు వచ్చాయి. నేడు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి..రోజురోజుకూ చిన్నారులపై వీధి కుక్కలు, కోతుల దాడులు పెరుగుతున్నందున.. మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయా మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు. వెటర్నరీ సిబ్బందితో కలిసి పాఠశాలలకు వెళ్లి దాడులకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలాల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 వేల మంది విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేస్తున్నామని.. అధికారులు క్షేత్రస్థాయిలో వాటి నాణ్యత పరిశీలించి, అందరికీ అందాయో లేదో వారం రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు.2023 జూన్ నాటికి ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

## స్మశాన వాటికలోని పెరిగిన చెట్లను తొలగించి శుభ్రం చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే మర్రి



**మల్కాజ్గిరి, 23(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతి నగర్లోని ఎస్.సి.స్మశానవాటికలో చాలా కాలంగా ఎవరూ పట్టించుకోకపోవడంతో భారీగా చెట్లు పెరిగాయని, స్మశానవాటిక లోపలికి వెళ్ళే దారి కూడా మూసుకుపోయిందని ఎమ్మెల్యేకి తెలియజేసిన భారతమాత భజన మందిరం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.స్పందించిన ఎమ్మెల్యే గారు వెంటనే స్థానిక బల్దియా ఏ.ఈ మధురిమతో ఫోన్లో మాట్లాడి వెంటనే స్మశానవాటికలో అడ్డదిడ్డంగా పెరిగిన మొక్కలను తొలగించి, శుభ్రం చేయాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో మొఘులయ్య, భిక్షపతి లక్ష్మణ్ తదితరులున్నారు

## రక్తదాన శిబిరంను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎంపీ. ఈటల రాజేందర్





**మల్కాజ్గిరి,23(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవమహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను ప్రారంభించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. రక్తదానం చేసిన వారికి శాలువా కప్పి సత్కరించి, సర్టిఫికెట్ అందించారు. ఓల్డ్ నేరేడ్మెట్ లోని ఎస్ఎస్ గార్డెన్ జరిగిన ఈ లో కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, BJYM రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, వినాయక నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, BJYM జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మల్కాజ్గిరి అసెంబ్లీ కన్వీనర్ డివన్ వెంకటేష్, BJYM రాష్ట్ర మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్, సీనియర్ నాయకులు వీకే మహేష్ , మాణిక్ రెడ్డి, జగదీష్ గౌడ్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ తుమ్మేటి సమ్మిరెడ్డి దశదిన కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు...



**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 23 (పిసి డబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట పట్టణం MPR గార్డెన్స్లో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారితో పాటు కరీంనగర్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

